## 2026 నుంచి డిజిటల్ చెల్లింపుల్లో కొత్త నిబంధనలు

డిజిటల్ చెల్లింపులకు సంబం ధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) కొత్త నియమాలు తీసుకురానుంది. డిజిటల్ లావాదేవీల్లో ఎస్సెమ్మెస్ ఆధారిత ఓటీపీతో పాటు అదనంగా అథెంటికేషన్ ప్రక్రియ ఉం టుంది .ఇవి వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆర్‌బీఐ గురువారం ప్రకటించింది. ఈ నిబంధనల్లో భాగంగా ఎస్సెమ్మెస్ ఆధారిత వన్-టైమ్ పాస్‌వర్డ్‌కు మించి టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2ఎఫ్ఏ)ని అమలు చేసేందుకు అవసరమైన మార్గాలను అనుమతించనున్నారు. ప్రస్తుతం ఓటీపీ వ్యవస్థ సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ.. పెరుగుతున్న టెక్నాలజీ కారణంగా ప్రత్యామ్నాయ అథెంటికేషన్ వ్యవస్థ ఉండాలని ఆర్‌బీఐ భావించింది. ఇదే సమయంలో అదనపు అథెంటికేషన్ ప్రక్రియను


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 శనివారం 27 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# బీసీలకు 42% కోటా


- స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నం. 9 జారీ
- వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం కల్పించేలా చారిత్రక నిర్ణయం
- రాజ్యాంగ నిబంధనల మేరకు రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు వెల్లడి
- బీసీల సమగ్ర అభివృద్ధి సాధనే లక్ష్యమన్న ప్రభుత్వం
- ఉత్తర్వులకు అనుగుణంగా చర్యలకు పీఆర్, మున్సిపల్ శాఖలకు ఆదేశం
- బీసీ రిజర్వేషన్ల నిర్ధారణ కోసం గత ఏడాది డెడికేటెడ్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసిన సర్కారు
- అసెంబ్లీ, మండలిలో బీసీ వర్గాల బిల్లుకు ఆమోదం



హైదరాబాద్

వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించింది. ఈ మేరకు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్ శుక్రవారం జీఓ ఎంఎస్ నంబర్ 9 జారీ చేశారు. రాజ్యాంగ నిబంధనల మేరకు బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ రిజర్వేషన్ల ద్వారా బీసీల సమగ్ర అభివృద్ధి సాధించవచ్చనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ ఉత్తర్వులకు లోబడి రాష్ట్ర పంచాయతీరాజ్, పురపాలక శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. - మిగతా 2లో

## ఉక్రెయిన్ వ్యూహంపై పుతిన్‌తో మోదీ చర్చలు!



- ట్రంప్ సుంకాల ఫలితం
- నాటో చీఫ్ ప్రకటన
- ఉక్రెయిన్‌పై మీ వ్యూహమేమిటని భారత ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌ని అడిగారు
- అమెరికా అధ్యక్షుడు విధించిన సుంకాలు ఎదుర్కొంటున్న కారణంగానే ఉక్రెయిన్‌పై మీ వ్యూహం ఏమిటని పుతిన్‌ని మోదీ అడిగారు

## సొమ్ము చెల్లిస్తే చెక్ బౌన్స్ నుంచి విముక్తి!



- చెక్‌బౌన్స్ కేసుల్లో సుప్రీంకోర్టు తాజా మార్గదర్శకాలు
- చెక్‌లోని మొత్తాన్ని చెల్లిస్తే.. న్యాయాధికారి, చెక్‌లో పేర్కొన్న మొత్తం మీద 5 శాతాన్ని న్యాయసేవల ప్రాధికార సంస్థకు లేదా సంబంధిత సంస్థకు చెల్లించాలని ఆదేశిస్తూ కేసును ముగించవచ్చు
- చెక్ బౌన్స్ కేసు సెషన్స్ కోర్టు లేదా హైకోర్టు వరకు వస్తే.. న్యాయమూర్తి చెక్‌లోని మొత్తం మీద అదనంగా 7.5 చెల్లింపునకు ఆదేశించవచ్చు
- సుప్రీంకోర్టుకు ఆ కేసు వస్తే అదనంగా 10 చెల్లింపునకు ఆదేశించి కేసును కొట్టేయవచ్చు



## నూతన డీజీపీగా శివధర్‌రెడ్డి

**నెలాఖరున పదవీ విరమణ చేయనున్న జితేందర్**

హైదరాబాద్

రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా బత్తుల శివధర్‌రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుత డీజీపీ జితేందర్ ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్నారు. దీంతో నూతన డీజీపీగా - మిగతా 2లో

## 5లోగా ఫిరాయింపులపై విచారణ!

- 6 నుంచి 23 వరకూ సభాపతి విదేశీ పర్యటన
- న్యాయవాదులను సమకూర్చుకోవాలని ఇరుపక్షాలకు లేఖలు
- స్పీకర్ సమక్షంలో వాదనలకు సిద్ధమవుతున్న ఎమ్మెల్యేలు



హైదరాబాద్

పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులపై తమ వివరణలను అఫిడవిట్ రూపంలో ఇప్పటికే అందజేసిన 8 మంది ఎమ్మెల్యేలు.. వారిపై ఫిర్యాదు చేసిన భారాస ఎమ్మెల్యేల అభ్యంతరాలు, ఆధారాలపై వచ్చే నెల 5 లోగా విచారణ ముగించాలని శాసన సభాపతి సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ వచ్చే నెల 6 నుంచి 12 వరకూ బ్రిడ్జిటౌన్, బార్బడోస్‌లో జరగనున్న 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్సులో పాల్గొననున్నారు. దీనికి కొనసాగింపుగా యూకే, ఫ్రాన్స్, ఇటలీ దేశాల్లో వచ్చే నెల 12 నుంచి 23 వరకూ స్టడీ టూర్‌లో కొనసాగనున్నారు. ఇవన్నీ ముందస్తుగా కుదుర్చుకున్న కార్యక్రమాల దృష్ట్యా.. ఆ లోగానే విచారణ ముగించాలనే నిర్ణయానికొచ్చినట్లు సమాచారం. ఈ మేరకు - మిగతా 2లో

## నేడే 'స్థానిక' షెడ్యూల్!



- దాంతోపాటే నోటిఫికేషన్ కూడా..
- బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పన జీవో జారీ చేసిన ప్రభుత్వం
- స్థానిక ఎన్నికల నిర్వహణకు ఆదేశిస్తూ ఎస్ఈసీకి లేఖ
- 15 నుంచి 18 రోజుల్లోనే ఎన్నికలు నిర్వహించాలన్న సర్కారు!
- పీఆర్ శాఖ అన్ని ఏర్పాట్లూ చేసుకోవాలన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్

రాష్ట్రంలో స్థానిక ఎన్నికల దిశగా కీలక ముందడుగు పడింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జీవో ఆధారంగా వెంటనే స్థానిక ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తెలియజేయడంతో పాటు వచ్చే 15 నుంచి 18 రోజుల్లో ఈ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ)కు ప్రభుత్వం లేఖ (కాంకరెన్స్) పంపించినట్టు విశ్వసనీయ సమాచారం. ఈ ఆదేశాలకు అనుగుణంగా ఎస్ఈసీ శనివారం ఒకేసారి ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. శనివారం ఉదయం 11 గంటలకు ఎన్నికల ఏర్పాట్లపై ఎస్ఈసీ కార్యాలయంలో సీఎస్, డీజీపీ, పీఆర్, రెవెన్యూ, ఇతర శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో కమిషనర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో అన్ని అంశాలపై పూర్తి స్పష్టత వచ్చాక, ఎన్ని విడతల్లో ఎన్నికలు - మిగతా 2లో



## ముగిసిన మిగ్-21 శకం

**చండీగఢ్‌లో తుది వీడ్కోలు**

**62 ఏండ్లు విశిష్ట సేవలు**

చండీగఢ్

భారత వైమానిక దళంలో సుదీర్ఘ కాలం(62 ఏండ్లు) సేవలందించిన మిగ్-21 విమానాల శకం శుక్రవారం ముగిసింది. చండీగఢ్‌లో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో ఎయిర్‌చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ మిగ్-21 బైసన్‌ను చివరిసారిగా నడిపారు. ప్రియా శర్మ మిగ్‌ను నడిపిన చివరి మహిళా పైలట్‌గా నిలిచారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్, సీడీఎస్ అనిల్ చౌహాన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాంథర్స్‌గా పిలిచే మిగ్-21 జెట్స్ ల్యాండింగ్ సందర్భంగా జల ఫిరంగులతో వందనం చేశారు. 1966-1980 - మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం మనదే
- క్షేత్రస్థాయిలో కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయాలి
- ముఖ్యనేతలతో సమీక్షలో కేసీఆర్
- జూబ్లీహిల్స్ పార్టీ అభ్యర్థిగా మాగంటి సునీతా గోపీనాథ్ పేరు ఖరారు



హైదరాబాద్

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, అధికారంలోకి వచ్చిన 22 నెలల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోని కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారాస అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. - మిగతా 2లో

# గొర్రెల యూనిట్ల పంపిణీ పథకం కొనసాగించాలి

**గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్**





**గట్టుప్పల్ ప్రభాతసూర్య 27** గొర్రెల యూనిట్ల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం గట్టుప్పల మండల కేంద్రంలో జరిగిన గొర్రెల మేకల పెంపకదారుల మండల మహాసభలో అచ్చిన శ్రీను అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాగర్ల మల్లేష్ మాట్లాడుతూ డీడీలు కట్టి పెండింగ్లో ఉన్న వారికి వెంటనే గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలని, ఫ్రీజింగ్ చేసిన పెంపకదారుల బ్యాంక్ ఖాతాలను ఫ్రీజింగ్ ఎత్తివేయాలని, ప్రమాదంలో మరణించిన గొర్రెల కాపరుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, జీవాలకు ఇన్సూరెన్స్ పథకం కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 559, 10, 16 జీవోలను అమలు చేయాలని, ఫారెస్ట్ భూముల్లో మేపకుండా వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, సంవత్సరానికి నాలుగు దఫాలుగా నట్టల మందులు త్రాపించాలని, సీజనల్ వ్యాధులపై వ్యాక్సిన్లు మండలస్థాయిలో అందుబాటులో ఉంచాలని కోరారు. పశువుల దవాఖానల్లో డాక్టర్ల ఖాళీలను భర్తీ చేసి, నిరుద్యోగ యువతకు సబ్సిడీ రుణాలు అందజేయాలని ఆయన తెలిపారు. గొర్రెల మేకల పెంపకదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 30న మునుగోడు మండల కేంద్రంలో జరగనున్న జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని, అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. అనంతరం గొర్రెల మేకల పెంపకదారుల సొసైటీ అధ్యక్షుడు కొండే సత్తయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, జెర్రి పోతుల ధనంజయ, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, ముసుకు బుచ్చిరెడ్డి, బండ నరేందర్, సుర్గి యాదయ్య, రావుల వెంకటయ్య, మందుల శంకరయ్య, కుందే రాజు తదితరులు.

# మర్రిగూడ మండలంలో చాకలి ఐలమ్మ జయంతిని మర్రిగూడ మండల రజక సంఘము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు





**మర్రిగూడ సెప్టెంబర్ 26(ప్రభాత సూర్య)** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలపై తిరగబడిన వీరనారి చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా ఆ యోధురాలికి మర్రిగూడ బస్టాండ్ నందు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్ గారు పాల్గొనడం జరిగింది. వారు చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తితో పెత్తం దారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన విషయాన్నీ తెలీయజేశారు....ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలయ్య,మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య,ఎలిమినేటి సతీరెడ్డి, డైరెక్టర్ పగడాల లింగయ్య,చెరుకు శ్రీరాములు, సిలువేరు వెంకటేష్,పగడాల పెద్ద అంజయ్య, వెంకటంపేట చిన్న శేఖర్, వెంకటంపేట పెద్ద శేఖర్,కోలుకులపల్లి యాదయ్య, చెరుకు శ్రీరాములు, పగడాల రఘు, వెంకటంపేట అంజి, వెంకటంపేట మల్లేష్, సిలువేరు మహేష్, వెంకటంపేట చంద్రయ్య, పగడాల యాదయ్య, పుప్పాల యాదయ్య,గట్టు మణి, పొనుగోటి శేఖర్, సిలువేరు రఘు, కొక్కు లక్షిపతి, తదితరులు మండలం రజక సంఘము నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

# బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక

**-చౌటుప్పల్ తహసీల్దార్ వీరాభాయ్**





**చౌటుప్పల్. సెప్టెంబర్ 26. ప్రభాత సూర్య :** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని చౌటుప్పల్ తహసిల్దార్ వీరాభాయ్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్, శ్రీ మేధ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ ఎమ్మార్వో వీరబాయి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... బతుకమ్మ పండుగను తెలంగాణ ఆడపడుచులు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు పూలతో గౌరీదేవిని పూజిస్తారని, మహాలయ అమావాస్యనాడు ఎంగిలిపూల బతుకమ్మ ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుందని తెలిపారు. విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రాదరణతో , పూలతో అలంకరించుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల బతుకమ్మలతో పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని పేర్కొన్నారు. చెడు పై విజయం సాధించిన పండుగ విజయదశమని తెలిపారు. అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ లు సిలివేరు శ్రీనివాస్, లింగారెడ్డి, అధ్యాపకులు బాలకృష్ణ, రాజేష్, లింగస్వామి, నవ్య, రజిత, పి జ్యోతి, భాగ్యలక్ష్మి, ఎల్ జ్యోతి, ప్రత్యూష, రాజశేఖర్ రెడ్డి, జంగారెడ్డి, బొడ్డుపల్లి రాజు, రాణి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**చౌటుప్పల్.సెప్టెంబర్ 26. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి స్థానిక హనుమాన్ నగర్, మార్కండేయ నగర్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవార్లను శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరము అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. హనుమాన్ నగర్ లో ఇంత పెద్దగా అమ్మవారు ఉత్సవాలు చేయడం ఎంతో అభినందించాల్సిన శైలజ దంపతులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సుర్వి నరసింహ గౌడ్, బొంగు జంగయ్య గౌడ్, మొగదాల రమేష్, కాసోజు గోవర్ధన చారి, భీమిడి మోహన్ రెడ్డి, గుర్రం వెంకటేశం, హనుమాన్ యూత్ అధ్యక్షులు కడప అమర్, కాసోజు మధు, శ్యామల, సత్యనారాయణ, ఉడుత శ్రీశైలం, శ్రీకాంత్, సోను నాయక్, వరుసు రాజు, లింగాచారి, ఎల్లయ్య, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పాపిరెడ్డి, విగ్రహ దాతలు కాసోజు హరిత శివ కుమార్ చారి, మహిళా భక్తులు మేఘన, ఇందిరా, మంగ,వాణి, నవ్య, హరిత, పబ్బు ధనమ్మ, లిల్లీ తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న

**పీ. ఏ.సీ.చైర్మన్ ఆరెకపూడి గాంధీ....**



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ లో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ తుల్జా భవాని అమ్మ వారి దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసిన పీ. ఏ.సీ. చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీ ఏ సీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో , శాంతి సౌభాగ్యలతో జీవించాలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ ఆకాక్షించారు. స్థానికంగా ఎంతో ప్రసిద్ధి చెందిన తుల్జాభవాని అమ్మవారి ఆలయ పునరుద్దీకరణ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని అతి త్వరలో చేపట్టబోతున్నామని పీ ఏ సీ చైర్మన్ గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోతుల్జభవాని టెంపుల్ ఈఓ సత్య చంద్ర రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, వార్డ్ మెంబర్ కవిత గోపాల్ కృష్ణ, వార్డ్ మెంబెర్ రాము, పవన్ గుప్త, పాండు, ఎస్ ఎల్ వీడీసీ రవి యాదవ్, కృష్ణ, నటరాజ్, కిరణ్ యాదవ్, శేఖర్, సంపత్, మల్లేష్ యాదవ్, శ్రీనాథ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిలివేరు అరుణమ్మ మృతి బాధాకరం , కుటుంబానికి తీరని లోటు

**ఆమె కుటుంబ సభ్యులకు ъ5000 రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన విద్యార్థి నాయకుడు సిలివేరు విష్ణు**



**మర్రిగూడ సెప్టెంబర్ 26 (ప్రభాత సూర్య)** ?? మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన చిలివేరు అరుణమ్మ మృతి బాధాకరమని వారి కుటుంబానికి తీరని లోటని మునుగోడు నియోజకవర్గ విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు ఆమె అనారోగ్యం తో శుక్రవారం మృతి చెందడం తో ఆమె భౌతిక కాయనికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు ఆమె కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందచేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని ఆయన అన్నారు .ఆయన వెంట . గ్రామ. ప్రజలు. ఉన్నారు

## వాసవి మాత ధనలక్ష్మీ రూపంలో భక్తులకు దర్శనం

**రూ.1,11,11,1111లతో విశేష అలంకరణ**



**పెబ్బేరు సెప్టెంబర్ 26 ప్రభాత సూర్య** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అయిదో రోజైన శుక్రవారం శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు రూ.1,11,11,1111(అక్షరాల కోటి పదకొండు లక్షల పదకొండు వేల పదకొండు వందల పదకొండు రూపాయలతో ధనలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేష అలంకరణలో అమ్మవారు దేదివ్యమానంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం అందులోనూ ధనలక్ష్మీ అవతారం, ప్రత్యేక అలంకరణ ఉండటంతో ఆలయానికి భక్తుల తాకిడి సైతం అధకంగానే ఉంది. ఆలయ అర్చకులు దంపతులతో ప్రత్యేక పూజలు చేయించారు. పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు, చిన్నారులు ఉత్సవమూర్తి వద్ద కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. మహా మంగళహారతి నీరాజనంతో ఆలయ అర్చకులు అమ్మవారిని భక్తి ప్రపత్తులతో కొలిచారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు

**వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్**



**పెబ్బేరు సెప్టెంబర్ 26 ప్రభాత సూర్య** 1895 సెప్టెంబర్ 26న ఓరుగంటి మల్లమ్మ సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించిందని. వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సాయుధ పోరాటంతో పెత్తందారు అణచివేతను వ్యతిరేకిస్తూ.. సమానత్వం కోసం పోరాడిన మహా గొప్ప మహనీయురాలని ఆమె సేవలను గుర్తు చేశారు. నేటి తరానికి ఒక తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత సామాజిక ఆధునిక పరిమణానికి మార్గదర్శకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు నరసింహ, సూరన్న, జయన్న,పారిజాతం, దస్తగిరి, బాలయ్య,శ్రీకాంత్, రాముడు రాజు, కాంగ్రెస్ నాయకులు .బుర్ర మోని రాములు.తుపాన్ యూనియన్ అధ్యక్షులు ఉషన్న, అల్లి బాబు. గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## గంధ వారి గూడెం లో దేవి నవరాత్రి ఉత్సవాలు

నాగవల్లి నాగరాజు మాధురి



**నల్గొండ సెప్టెంబర్ 26 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం గంద వారి గూడెం ఎస్ ఎల్ బి సి సీతారామ దేవాలయంలో దేవి నవరాత్రుల ఉత్సవాల భాగంగా ఐదవ రోజు శుక్రవారం అమ్మవారు లక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నాగవల్లి నాగరాజు మాట్లాడారు గంధ వారి గూడెం కాలనీవాసులను రాష్ట్ర ప్రజలను, అమ్మవారి చల్లని చూపుతో సుఖసంతోషాలతో పాడి పశుసంపదలతో పిల్లాపాపలతో వర్ధిల్లాలని కోరారు పూజా కార్యక్రమం అనంతరం కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు కార్యక్రమంలో నాగవల్లి నాగరాజు మాధురి, అక్కి శ్రీనివాసులు సుమతి, పసుపులేటి శ్రీనివాస్ నవ్య శ్రీ, రొక్కం వెంకటరెడ్డి, యానాల వెంకటరెడ్డి, అక్కి రమేష్ సరిత, కడారి శేఖర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నాను జయప్రదం చేయండి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు




**భువనగిరి, సెప్టెంబర్ 26( ప్రభాత సూర్య):** ఈనెల 27న సిపిఎం ఆధ్వర్యంలో రీజనల్ రింగ్ రోడ్డు (త్రిబుల్ ఆర్) అలైన్ మెంట్ మార్చాలని, భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమికి బదులు భూమి ఇవ్వాలనే కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నాలో భూములు కోల్పోతున్న రైతులు వారికి మద్దతుగా వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్ల పేరుతో వివిధ మండలాల్లోని రైతులకు సంబంధించిన వేలాద ఎకరాల భూములను గుంజుకుంటున్నారని విమర్శించారు. రీజనల్ రింగ్ రోడ్డుకు ప్రభుత్వం చెప్పిన విధంగా హైదరాబాద్ ఔటర్ రోడ్డు నుండి 40 కిలోమీటర్ల అవుతల భాగంలో రీజినల్ రింగ్ రోడ్డు ఉండాలన్న ప్రతిపాదనను ఎమ్మెల్యేల, మంత్రుల, రియల్ ఎస్టేట్ సంస్థల, బడా వ్యాపారుల భూములను కాపాడడానికి, వారి ప్రయోజనాల కోసం మార్చారని విమర్శించారు. ఉత్తర భాగంలో గత అలైన్ మెంట్ ప్రకారం తుర్కపల్లి, రాజపేట యాదగిరిగుట్ట, మోటకొండూర్ మండలాల మీదుగా భువనగిరి మండలంలోని చివరి గ్రామాల నుండి పోవలసిన రోడ్డు మధ్యన నుండి ఎందుకు పోతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికే ఈ ప్రాంత రైతులు యాదగిరిగుట్ట టెంపుల్, హైదరాబాద్ – వరంగల్ ప్రధాన రహదారి మరియు కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల కోసం, హై టెన్షన్ విద్యుత్తు లైన్లో కోసం భూములు కోల్పోగా గుంజుకుంటే రైతులు ఏ విధంగా బతుకుతారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ప్రతిపాదనలను విరమించుకోవాలని, ముందు ప్రకటించిన అలైన్ మెంట్ ప్రకారం రోడ్డు నిర్మాణం చేపట్టాలని, భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమికి బదులు భూములు ఇవ్వాలనే డిమాండ్స్ తో నిర్వహిస్తున్న ధర్నాలో పెద్ద ఎత్తున రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పాల్గొని ధర్నా నువ్వు జయప్రదం చేయాలని నర్సింహ కోరినారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, అబ్బులపురం వెంకటేష్, కొండపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 26( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తల్లిదండ్రులు,అధ్యాపకుల సమావేశం కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వారి సూచనలు సలహాలు ఇచ్చారు.కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను కళాశాలకు క్రమం తప్పకుండా పంపించాలని అలాగే ప్రతిరోజు వారి కళాశాలలో జరిగే బోధనా కార్యక్రమాల గురించి పిల్లలను అడిగి తెలుసుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు కనీసం నెలకు ఒకసారైనా కళాశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని గురించి అధ్యాపకులను అడిగి తెలుసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థుల స్నేహితులు వారి ప్రవర్తన గమనిస్తూ వారికి సరియైన మార్గదర్శనం చేస్తూ ఉండాలని అధ్యాపకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తో , అధ్యాపకులతో విద్యార్థుల తల్లిదండ్రులు ముఖాముఖి విద్యార్థుల ప్రగతిని గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకులు మంగ్యా నాయక్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు జనార్ధన్, ముత్యాలు, మాధవి, రమేష్ ,కౌసర్ ,భాస్కర్ రావు, లక్ష్మీ నరసింహ, నరసింహారావు, లింగయ్య, శేఖర్, ఉష, శ్రవణ్, మహేశ్వరి, అమీర్ ఖాన్, జావేద్, మంజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాత సూర్య) :** తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె చూపిన బాట నేటికీ అనుసరణీయమని టిపిసి ఉపాధ్యక్షుడ, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జయంతిని పురస్కరించుకుని కూకట్ పల్లి, మూసాపేటలో ఆమె విగ్రహాలకు పూలమాలలు వేసి రమేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో దుష్టశక్తులపై ఐలమ్మ పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యువ నాయకుడు గాదె శివ చౌదరి, యాదగిరి, సత్యనారాయణ, నరసింహ యాదవ్, రాజు, తూము సంతోష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

## ఇనిస్టిట్యూట్ ప్రారంభించిన బిఆర్ఎస్ మాజీ ఎంపి వినోద్ కుమార్ మరియు మారబోయిన రవి యాదవ్.

రవి యాదవ్ ని అభినందించిన వినోద్ కుమార్....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మాజిద్ బండలో జీ ఇన్సిటీట్యూట్ ఆఫ్ మీడియా ఆర్ట్స్ వారి ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ మాజీ ఎంపీ బి వినోద్ కుమార్ తో కలసి పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఈ సందర్భంగా ఇన్సిటీట్యూట్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ రవి యాదవ్ తో కలసి రిబ్బన్ కట్ చేసి ఇన్సిటిట్యూట్ ను ప్రారంభించారు అనంతరం ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజు మజీద్ బండలో రవియాదవ్ తో కలిసి ఇన్సిటిట్యూట్ ను ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని నేటి యువతకు వారి గుణాత్మతకు అనుగుణంగా విద్యా సదుపాయాలు కల్పించడంలో జీ ఇన్సిటిట్యూట్ తోడ్పడుతుందని యువతకు విద్యా సదుపాయాలు కల్పించడం మనందరి బాధ్యతని మీడియా విద్యా రంగానికి ఈ ఇన్సిటిట్యూట్ ఒక మైలు రాయిలా నిలుస్తుందని అన్నారు అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు అందరూ పార్టీని వీడినా రవియాదవ్ మాత్రం పార్టీలోనే ఉంటూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కార్యకర్తలను ప్రజలను ఉత్తేజ పరుస్తూ శేరిలింగంపల్లి ప్రజలపక్షాన పోరాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళుతూ బిఆర్ఎస్ పార్టీ పరంగా ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ తనకంటూ ఒక చెదరని ముద్ర వేసుకుంటూన్నాడని బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ప్రభుత్వం లో అభివృద్ధి ఏం లేదని ప్రజలకు తెలియపరుస్తూ. మన భస్తి బాట లాంటి కార్యక్రమాలతో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టి కి అధికారుల దృష్టికి తీసుకెళ్లటంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న యువ నాయకుడు రవియాదవ్ ని అభినందిస్తున్నానని అన్నారు అదేవిధంగా రాబోయే రోజుల్లో ఒక గొప్ప నాయకుడిని రవి యాదవ్ లో చూడబోతున్నామని ఈ సందర్భంగా మాజీ ఎంపీ బి వినోద్ కుమార్ అన్నారు.

## భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని దూచించిన న్యాయవాదులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

-హైకోర్ట్ న్యాయవాదులు



**హైకోర్ట్ :** బహుజన్ అడ్వకేట్స్ సమాజ్ (బాస్)ఆధ్వర్యంలో హైకోర్ట్ బార్ కౌన్సిల్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారత సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గావాయ్ ని అవమాణించిన సిద్ధిపేట న్యాయవాదులు పొద్దుటూరి శ్రీకాంత్, ఎం. మురళి మోహన్ రావులను తక్షణమే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని, పూర్తి విచారణ చేయాలని హైకోర్ట్ న్యాయవాదులు నిరసన వ్యక్తం చేసి బార్ కౌన్సిల్ లైసెన్స్ రద్దు చేయాలని తెలంగాణ బార్ కౌన్సిల్ సెక్రటరీకి పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్ట్ న్యాయవాదులు మాజీ సెక్రటరీ డి. ఎల్. పాండు,జెల్లీ నరేందర్ మరియు హైకోర్ట్ న్యాయవాదులు చాట్ల మధు, డి. సురేష్ కుమార్,చిల్లా రమేష్, భీమ్ రావ్,పోలె విష్ణు, వేణుగోపాల్, బందన్న, ఎడ్ల రవి, మురళి, సైదులు, కొమ్ము సైదులు,రాజు మొదలైన న్యాయవాదులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం కొరకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి వినతి పత్రం




వినతి పత్రాన్ని అందజేసిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు.

కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ.

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాత సూర్య) :**కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణం కొరకు కూకట్పల్లి నియోజకవర్గం పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలము, భవనం లేక ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ మీట్లు,యూనియన్ మీటింగులు, సమస్యల గురించి చర్చించుకుందామంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.ఇక్కడ విలేకరుల ఐక్యతా లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ విలేకరి ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు. అలాగే విలేకరులను సంఘటితం చేయలేక పోయారని ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సానుకూలంగా స్పందిస్తూ కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.లక్ష్మి, సభ్యులు అనిల్ కిషోర్, బాలాపురం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ ఎం.ఏ.నగర్‌లో నవరాత్రులు వేడుకలు మరియు అన్నదాన కార్యక్రమం...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**విజయదశమి నవరాత్రుల పవిత్ర సందర్భంలో, టి.పి.సి.సి జనరల్ సెక్రటరీ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ శ్రీ జగదీశ్వర్ గౌడ్ , మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ తో కలిసి మియాపూర్ ఎం.ఏ.నగర్‌లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి పూజా మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పల్లె మురళి, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాంబాబు, అనిల్, గోపాల్, మధమంచి వంశీ, గోకినేపల్లి రమేష్, యలమంచి ప్రవీణ్, రత్నాచారి తదితరులు పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ... “నవరాత్రులు మన సంస్కృతి మరియు సంప్రదాయాలను మనకు గుర్తు చేస్తున్న పవిత్ర ఉత్సవాలు. ఈ సందర్భంగా అమ్మవారి పూజ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం, మన సమాజంలో సేవా చైతన్యాన్ని పెంపొందించడం చాలా ముఖ్యమైనది. మనం అన్ని వర్గాల ప్రజలతో కలిసి సాంప్రదాయాలను కొనసాగిస్తూ, యువతకు మంచి మోడల్‌గా నిలవాలి అని పేర్కున్నారు.

## నల్గొండలో మోటో మైండ్స్ కార్ డెక్కర్స్ ఘనంగా ప్రారంభం



**నల్గొండ సెప్టెంబర్ 26 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం డీవీకే రోడ్డులో గల శ్రీ స్టీల్ షాపు ఎదురుగా శుక్రవారం షాపు నిర్వాహకులు నాగిరెడ్డి, శ్రీకాంత్ లు ప్రారంభించి మాట్లాడారు నమ్మకం నాణ్యతకు మారుపేరు మోటో మైండ్స్ కార్ డెకర్స్ కారులను అందంగా చేసుకోవడానికి సీట్ కవర్స్, సౌండ్ సిస్టం అయిన మొదలైన వాటిని సర్వీస్ చేయబడునని అంతేకాకుండా కార్ల విడిభాగాలు, కారుకు సంబంధించిన అన్ని వస్తువులు లభించిన అని తెలిపారు.ఈ అవకాశాన్ని పట్టణ గ్రామీణ కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము తదితరులు పాల్గొన్నారు

## చందానగర్ సర్కిల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** చందానగర్ సర్కిల్ పరిధిలోని డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల లో పీ ఏ సీ చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి , బలింగ్ గౌతమ్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి ఆడి పాడారు, అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతకు ప్రత్యేక అని అన్నారు, ఈ ఉత్సవాల మొదటి బహుమతిగా గంగారం మహిళ సంఘం బహుమతిని గెలుపొందారు, రెండో బహుమతిగా తారానగర్ వీకర్ సెక్షన్ వారు గెలుపొందారు, మూడో బహుమతి చందానగర్ ఎస్ ఎల్ ఎఫ్ వారు గెలుపొందారు, నాలుగో బహుమతి ఇంద్రానగర్ మహిళా సమైక్య వారు గెలుపొందడం జరిగింది, ఈ సందర్భంగా బాలింగ్ గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు ఐక్యత సాంప్రదాయ, విలువలు, సాంస్కృతిక, వారసత్వం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ , వీరేందర్,మల్లేష్ గౌడ్ , కంది జ్ఞానేశ్వర్ , సంజయ్ , రాకేష్, నాయకులు, కార్యకర్తలు, సోదరిమణులు, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం కొరకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి వినతి పత్రం

వినతి పత్రాన్ని అందజేసిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు.

కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ.



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాత సూర్య) :**కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం కొరకు కూకట్పల్లి నియోజకవర్గం పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలము, భవనం లేక ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ మీట్లు,యూనియన్ మీటింగులు,సమస్యల గురించి చర్చించుకుందామంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.ఇక్కడ విలేకరుల ఐక్యతా లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ విలేకరి ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు. అలాగే విలేకరులను సంఘటితం చేయలేక పోయారని ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సానుకూలంగా స్పందిస్తూ కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.లక్ష్మి, సభ్యులు అనిల్ కిషోర్, బాలాపురం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ సన్యాసిగా మారి దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారు.

కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు నియోజకవర్గానికి సేవ చేస్తా
ప్రతి ఎన్నికల్లో గెలుపు మనదే కావాలి..
:మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సన్యాసిగా మారి దేశాన్ని అభివృద్ధి చేస్తుంటే కొంతమంది సన్యాసులు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో మెదక్ వెళ్లే రోడ్డులో నర్సాపూర్ నియోజకవర్గ బిజెపి పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరై మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 18 గంటలు ప్రజల కోసం సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. తన గెలుపు కోసం నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని ప్రస్తుతం జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం తాను కష్టపడతానని అన్నారు. కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా అందుబాటులో ఉండి ఆదుకుంటానని ఆయన తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు పనిచేస్తానని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ తో పాటు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటిసి స్థానాలు అధిక సంఖ్యలో బిజెపి గెలవాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఈ పదవిని చిన్నచూపు చూడవద్దని అన్నారు. నర్సాపూర్ మున్సిపల్ లో ఎక్కువ శాతం కౌన్సిలర్లుగా గెలిచి నర్సాపూర్ లేదని దిగులు చెందాల్సిన అవసరం లేదని తాను గెలుస్తానని విశ్వాసం ఉంటే అన్ని సాధ్యమైతాయని అన్నారు. అంతకుముందు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకురాలు కవితా రెడ్డి,బిజెపి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడుబుచ్చేష్ యాదవ్, నర్సాపూర్ మాజీ కౌన్సిలర్లు రమేష్ యాదవ్, యాదగిరి, 8 మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



**ప్రబాద సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26:** శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల సౌందర్యాన్ని ప్రతిబింబిస్తూ రూపొందించబడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. వైద్య ఆరోగ్యశాఖ మహిళా ఉద్యోగులు,పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. ఈ వేడుకలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు కలెక్టరేట్‌లో కొత్త శోభను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా ఉత్సాహంగా, ఆనందంగా పండుగను జరుపుకున్నారు.

## త్రిబుల్ఆర్లో బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలి

రేపు సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగు ధర్నా ను జయప్రదం చేయండి
సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
కెకే భవన్ లో కరపత్రం విడుదల



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26:** త్రిబుల్ఆర్లో బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలనీ రేపు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగు ధర్నా ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు రైతులను కోరారు. నేడు సంగారెడ్డి కేకే భవన్ లో నిర్వసిత రైతుల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ ను శాస్త్రీయంగా అలైన్మెంట్ చేయాలనీ ప్రభుత్వంను కోరారు. పెద్దల భూములు కాపాడుటకు త్రిబుల్ ఆర్ అష్ట వంకరులు తిరిగిందన్నారు. భూములు పోతున్నాయని మనోవేదనకు రైతులు గురవుతున్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలనీ, నిర్వాసిత రైతులకు భూమికి భూమి ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతు కుటుంబ సభ్యులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్రిబుల్ ఆర్ రైతులకు న్యాయం చేయాలని రేపు సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం. నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు కె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన ధ్యేయంగా సేవలందిస్తున్న వాసుదేవ్ కో





-ఆపరేటివ్ సొసైటీ..

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాత సూర్య) :**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో స్థాపితమైన వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ, తమ మొదటి వార్షికోత్సవాన్ని జీడిమెట్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కె. రామారావు, ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దారులు, రుణగ్రహీతలు మరియు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు మూడు శాఖల ద్వారా 10 కోట్ల రూపాయల సేవలు అందించామని, సుమారు 3,000 కుటుంబాలకు మద్దతు కల్పించామని తెలిపారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, రానున్న కాలంలో మరిన్ని జిల్లాల్లో బ్రాంచులు ఏర్పాటు చేసి సేవల విస్తరణ లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపారులు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అనేక పథకాలు అందిస్తున్నామన్నారు. డిపాజిట్లు, లోన్లతో పాటు మెడికల్ క్యాంపులు, రుణగ్రహీతల కోసం ఇన్సూరెన్స్ పథకాలు ప్రారంభించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇండియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్. రామకృష్ణ, వి.వి. రమణ రావు, డా. శ్రీనివాస్, డా. ఉమా గౌరీ, డా. మల్లికార్జునరావు గార్లను సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. మహాదేవ్ సేవా ట్రస్ట్ కొంపల్లి ప్రతినిధులు హాజరై, నిర్వాహకులను సన్మానించారు.

## పరిశ్రమల్లో కార్మికులకు “బోనస్ చట్టం” వర్తింపజేసి 20 శాతం బోనస్ ఇవ్వాలి


దసరా పండగకు కార్మికులందరికీ బోనస్ చెల్లించాలి
సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
పాశమైలారం లో సిఐటియు బోనస్ కరపత్రం విడుదల



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26:** పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు బోనస్ చట్టం వర్తింపజేసి 20 శాతం బోనస్ ఇవ్వాలని, దసరా పండగకు కార్మికులందరికీ బోనస్ చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. ఈరోజు పాశమైలారం పారిశ్రామిక వాడలో బోనస్ కరపత్రాన్ని సిఐటియు నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 300 పైగా పరిశ్రమలు ఉన్నాయని వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. సంవత్సరానికి ఒకసారి కార్మికులకు బోనస్ ఇవ్వాలని 1965 బోనస్ చట్టం ఉందని 2015 లో చట్టం ను అమెండ్మెంట్ చేశారని అన్నారు. కానీ అనేక పరిశ్రమల్లో బోనస్ చట్టం వర్తింప చేయట్లేదని అన్నారు. కనీస బోనస్ 8.33 శాతం ఇవ్వాలని, దానిని 20 శాతం వరకు కార్మికులకు బోనస్ చెల్లించవచ్చని చట్టం చెపుతున్న కార్మికులకు ఇవ్వడం లేదని అన్నారు. పాశమైలారంలో భారీ మధ్యతర పరిశ్రమలు ఎపిస్టోరియా (అరబిందో), న్యూ ల్యాండ్, ఎంఎస్ఎన్, మైలాన్, గ్లాండ్ ఫార్మా, ఆల్ఫా, కేజేఎస్, రిజ్ ఇండియా, ఆజాది, ఎంటార్ ఇంజనీరింగ్, సెన్సా కోర్, బ్రిలియంట్ ఒప్తమాస్, అంతేయా ఫార్మా, మొదలగు పరిశ్రమల్లో వందలాది కార్మికులు పనిచేస్తున్నారని కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. కనీస వేతనాలు ఇఎస్ఐ పిఎఫ్ ఓటి డబుల్ గ్రాట్యుటీ,ఈయల్స్ వంటి చట్టపరమైన సౌకర్యాలు హక్కులు అమలు చేయడం లేదని అన్నారు. 1965 బోనస్ చట్టం ప్రకారం కార్మికులకు అందరికీ 20 శాతం బోనస్ ఇవ్వాలని, దసరా పండగకు బోనస్ చెల్లించాలని, బోనస్ చెల్లించని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులంతా ఐక్యంగా పోరాడి బోనస్ సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు వెంకటేష్ శ్రీనివాస్ దుర్గేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ పట్టణంలో బతుకమ్మ, దసరా సంబరాల ఏర్పాట్లు పూర్తి

ప్రభుత్వ కళాశాల మైదానాన్ని
పరిశీలించిన మున్సిపల్ కమిషనర్
శ్రీ రామ్ చరణ్ రెడ్డి, పురోహితులు హరిప్రసాద్ శర్మ



**ప్రభత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26:** నర్సాపూర్ పురపాలక సంఘము పరిధిలో బతుకమ్మ సంబరాలు మరియు విజయదశమి (దసరా) పండుగ నిర్వహణ లో భాగంగా దసరా ఉత్సవాలు నిర్వహించు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం ప్రాంగణాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి,పట్టణ పురోహితులు హరి ప్రసాద్ శర్మ, మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పురోహితుల సలహా మేరకు సద్దుల బతుకమ్మ(పెద్ద బతుకమ్మ)ను ఈ సోమవారం అనగా తేదీ: 29.09.2025 నాడు, దసరా పండుగను గురువారం అనగా తేదీ : 02.10.2025 నాడు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు యాటకారి రాములు, నీరుడి ఉదయ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చిత్ర శ్రీకాంత్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది సల్ల మురళీ పాల్గొన్నారు.

## లక్ష్మీ అవతారంలో దుర్గామాతను దర్శించుకున్న భక్తులు.



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రశాంతినగర్ లోని దుర్గామాత అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న మూర్గేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకోవడం విశేషం. నవరాత్రుల్లో నాలుగో రోజు కావడంతో అమ్మవారికి లక్ష్మీ అవతారంతో అలంకరించడం జరిగింది. మురుగేష్ మాట్లాడుతూ అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో , అష్ట ఐశ్వర్యాలతో అందర్నీ చల్లగా చూడు అని లక్ష్మీమాతను కోరుకొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూర్గేష్, దినేష్, మహేష్, సాయిరాజ్, మీనా కుటుంబ సభ్యులు, దీక్ష తీసుకున్న మతాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని దూచించిన న్యాయవాదులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

-హైకోర్ట్ న్యాయవాదులు



**హైదరాబాద్ సెప్టెంబర్ 26 (ప్రభాత సూర్య)** హైకోర్ట్ : బహుజన్ అడ్వకేట్స్ సమాజ్ (బాస్)ఆధ్వర్యంలో హైకోర్ట్ బార్ కౌన్సిల్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారత సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గావాయ్ ని అవమానించిన సిద్ధిపేట న్యాయవాదులు పొద్దుటూరి శ్రీకాంత్, ఎం. మురళి మోహన్ రావులను తక్షణమే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని, పూర్తి విచారణ చేయాలని హైకోర్ట్ న్యాయవాదులు నిరసన వ్యక్తం చేసి బార్ కౌన్సిల్ లైసెన్స్ రద్దు చేయాలని తెలంగాణ బార్ కౌన్సిల్ సెక్రటరీకి పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్ట్ న్యాయవాదులు మాజీ సెక్రటరీ డి. ఎల్. పాండు,జెల్లీ నరేందర్ మరియు హైకోర్ట్ న్యాయవాదులు చాట్ల మధు, డి. సురేష్ కుమార్,చిల్లా రమేష్, భీమ్ రావ్,పోలె విష్ణు, వేణుగోపాల్, బందన్న, ఎడ్ల రవి, మురళి, సైదులు, కొమ్ము రాజశేఖర్, సైదులు,రాజు మొదలైన న్యాయవాదులు పాల్గొన్నారు.


## శిల్పారామంలో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియువీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో దాదాపుగా వంద చేనేత స్టాల్స్ ఏర్పాటుచేయడం జరిగాయి. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఒడిసి మరియు కూచిపూడి నృత్యాలు అలరించాయి. బెంగళూరు నుండి విచ్చేసి న ఒడిసి కళాకారులూ కుమారి నైయానా, కుమారి ప్రిశ లు తమ ప్రదర్శనలో గణేష్ శ్లోక, నవదుర్గ, వసంత్ పల్లవి, శివ స్తుతి, మోక్షఅంశాలను ప్రదర్శించారు. కుమారి ఎం ఎస్ ఎల్ ప్రవీణ శిష్య బృందం “వాసవి సాక్షాత్కారం “ నృత్య రూపకాన్ని మరియు వినాయక కౌతం, తాండవ నృత్యకారి, అన్నాడా నర్తన గణపతిమ్, చేరి యశోదకు, జతిస్వరం, శారదా శ్యామలే, శ్రీలలిత హారతి , దేవి మహత్యం, శ్రీమాత కౌతం, అంశాలను దాదాపుగా 90 మంది కళాకారులూ పాల్గొన్నారు.

## చెడుపై మంచిని సాధించిన జయమే విజయదశమి

టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాత సూర్య) :**దసరా ఉత్సవాలు చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి నిర్వహించుకుంటామని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. అల్లాపూర్ డివిజన్ పర్వత నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుంకన్న ఆహ్వానం మేరకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ విగ్రహాన్ని శుక్రవారం రమేష్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి రాఘవేందర్ ,సతీష్ గౌడ్, సుధాకర్, తూము సంతోష్, పల్లపు వేణు, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో బతుకమ్మ సంబరాలు

**ఇబ్రహీంపట్నం ప్రబాత సూర్య 27** ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ఐద్వా, సీఐటీయూ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశలత మాట్లాడుతూ "మహిళా సమానత సాధన మన లక్ష్యం. చెయ్యి చెయ్యి కలుపుదాం, చైతన్యాన్ని నింపుదాం. మహిళలను సమాజంలో గౌరవిద్దాం, ఆడపిల్లలను పుట్టనిద్దాం, మహిళలను రక్షించుకుందాం. దేశంలో మహిళలపై అనేక మహిళలకు అనుగుణంగా చట్టాలను తేవాలి. స్త్రీ పురుష భేదం లేకుండా సమానంగా చూడాలి. అన్ని రంగాలలో మహిళలు ముందుకు రావడానికి కృషి చేయాలి. ఈ దిశగా






మహిళల్లో చైతన్యం నింపడానికి బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నాం" అని అన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి సుమలత, విజయమ్మ, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ జి.కవిత, వై.స్వప్న, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.అరుణ, పి.ఉమా, సంధ్య, సంతోష, అనురాధ, విజయ, శ్రామిక మహిళలు శిరీష, సరిత, పద్మ, కలమ్మా, రాధ, పరమేశ్వరి, లక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి



**రాజపేట, సెప్టెంబర్ 26( ప్రభాత సూర్య):** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా రాజాపేట రజక సంఘం అధ్యక్షులు ఐరేని అంజయ్య అధ్యక్షతన గాంధీ కూడలిలో ఐలమ్మ జయంతిని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల రజక సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ తిరుమలేష్, ఎర్ర గోకుల జస్వంత్, సంగం మధు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, జూపల్లి ప్రవీణ్,వరిమడ్ల కనకయ్య, ఎస్ నాని, ఐరన్, పరశురాం,సంగం ఆంజనేయులు,కుమార్, కోయ లక్ష్మీ నరసింహ, బూరుగు శేఖర్ రెడ్డి,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బెడితే వీరేశం, చింతల దాసు, కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ కాకాల ఉపేందర్,బొంగోని ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి దేవి అంకరణలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 26( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రము లోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నదాన ఆశ్రమంలో శరణ నవరాత్రి సందర్భంగా 5వ రోజు మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. అనంతరం అన్నప్రసాదల సేవ కూడా చేపట్టడగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి భక్తులు పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కావాలని కోరారు.

## చాకలి ఐలమ్మ స్పూర్తి అందరికీ ఆదర్శం

-నేరెళ్ల రమేష్ రజక

130వ జయంతి ఘనంగా నిర్వహించిన కొత్తగూడెం రజక పట్టణ సంఘం నాయకులు

వీరనారి చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి

రజకుల సంక్షేమం కోసం ఫెడరేషన్ చైర్మన్ ను నియమించాలి




**కొత్తగూడెం, సెప్టెంబర్ 26( ప్రభాత సూర్య):** వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్ రజక సంఘం పట్టణ గౌరవ అధ్యక్షులు నేరేళ్ల రమేష్., పట్టణ అధ్యక్షులు కార్యదర్శులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన రజక సంఘం నాయకులు ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు అనంతరం కొత్తగూడెం రైల్వే స్టేషన్ బస్టాండ్ సూపర్ బజార్ సెంటర్లలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తి అందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ అన్నారు. అధిక సంఘం పట్టణ గౌరవ అధ్యక్షులు నేరెళ్ల రమేష్ రజక మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ దైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం...!

-తంగడపల్లి లో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా..

-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

-ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం










**చౌటుప్పల్.సెప్టెంబర్ 26. ప్రభాత సూర్య:** చిట్యాల ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామంలో తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా తంగిడిపల్లి గ్రామంలో రజక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లు ముఖ్య అతిథులుగా పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. .వెనుకబడిన కులానికి చెందిన మహిళ అయి ఉండి చిట్యాల ఐలమ్మ భూమి కొరకు, భుక్తి కొరకు ఆమె చేసిన పోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఆ రోజుల్లో పేదల పక్షాన పోరాటం చేయడం గొప్ప విషయని తెలిపారు. చాకలి ఐలమ్మ పేదరికం తొలగి పోతుందన్నారు. కులం, మతం గొప్పది కాదని గొప్ప కులంలో పుట్టినంత మాత్రాన గొప్ప వ్యక్తులు కారని అన్నారు. వ్యక్తిత్వాన్ని బట్టి గొప్పవాళ్లు అవుతారు కానీ కులాన్ని బట్టి కాదని తెలిపారు. అందరినీ ఆదరించి అందరి బాగోగులు చూస్తూ పేదవారి అభ్యున్నతి కోసం పోరాడేవాళ్లే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతారని అన్నారు. రాజకీయ నాయకులు చాకలి ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని సూచించారు. ఐలమ్మ స్ఫూర్తితో రెయింబవుళ్ళు కష్టపడి మునుగోడు నియోజకవర్గంను రాష్ట్రం లోనే అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ఐలమ్మ ప్రతీక అన్నారు. భూమికోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెండి రాజు, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, భాతరాజు సత్యం, కాసార్ల శ్రీనివాస్ రెడ్డి, చింతల సాయిలు, కొయ్యాడ సైదులు గౌడ్, తంగడపల్లి గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిళ్ల ఆశయ్య, రజక సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గౌరవ రజక సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, విగ్రహ దాతలు రజక సంఘం సభ్యులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరి విజయమ్మ దశదిన కార్యక్రమానికి హాజరైన

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి




**సంస్థాన్ నారాయణపూర సెప్టెంబర్ 26( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి బిజెపి నాయకులు గూడూరు ఇంద్రసేనారెడ్డి తల్లి గూడూరు మంజునాథ్ రెడ్డి నాయనమ్మ గూడూరు విజయమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో భీమిడి విమల రెడ్డి పల్లె గోపాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి నోముల మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, డైరెక్టర్ కృష్ణ, అందె యాదయ్య, పెద్దగోని కృష్ణయ్య, రాచకొండ రమేష్ బాబు, కొండ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ వడ్లు కొనుగోలు అవగాహన శిక్షణ.

నిర్దిష్ట రైస్ మిల్లర్ల కే ధాన్యం అందజేయాలి

:అదనపు కలెక్టర్ మాధురి.



**ప్రబాద సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26 :** నిర్దిష్ట రైస్ మిల్లర్లకు మాత్రమే ధాన్యాన్ని పంపాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి అన్నారు . శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మరియు సంబంధిత శాఖల ఆధ్వర్యంలో 2025-26 ఖరీఫ్ సీజన్ వడ్లు కొనుగోలు పై ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి పాల్గొన్నారు.ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి మాట్లాడుతూ జిల్లా లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సాంకేతిక పరికరాలు సిద్ధంచేసుకోవాలని అన్నారు . అన్ని కేంద్రాలలో వచ్చే నెల ఐదవ తేదీ లోపు ఏ ఏం సి లనుండి కొనుగోలు కేంద్రాలకు సంబందించిన సాంకేతిక పరికరాలు అన్ని తెచ్చుకోవాలని అన్నారు . కేంద్రాలను లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేయకూడదని అన్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్ వడ్ల కొనుగోలు కేంద్రాలద్వారా దొడ్డు ధాన్యం 1,75,000. మెట్రిక్ టన్నులు , సన్న రకం 20,000 , మొత్తంగా 1,95,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు . అటాచ్మెంట్ చేసిన ( నిర్దిష్ట రైస్ మిల్లర్లు ) రైస్ మిల్లర్లకు మాత్రమే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని పంపాలని అన్నారు . డి సి ఎస్ ఓ లు ,డి టి సి ఓ లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఐ కె పి కేంద్రాలు కేంద్రాలు 1, మొత్తం గా 216 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు . దొడ్డు రకం 194 కేంద్రాలు, సన్న రకం 22 కేంద్రాలుఏర్పాటుచేయాలన్నారు . గోనెసంచులను నేరుగా రైతులకు ఇవ్వకూడదని తెలిపారు . ఈ కార్యక్రమంలో డి ఏం సివిల్ సప్లై అంబాదాసు రాజేశ్వర్, డిపిఓ శివప్రసాద్, డిఎంఓ రియాజ్, అదనపు పీడీ డిఆర్డిఏ సూర్యారావు, డి టిసిలు సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

## వెల్మకన్నె బాలుడు ఋషి కుమార్‌కి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆర్థిక సహాయం



**గట్టుప్పల్ ప్రభాత సూర్య 27 :**వెల్మకన్నె గ్రామానికి చెందిన రావుల బాబు (దాసరి) కుమారుడు రావుల ఋషి కుమార్ అనారోగ్యంతో ప్రస్తుతం హైదరాబాద్‌లోని రెయిన్బో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు రావుల పర్వతాల ఆధ్వర్యంలో ఋషి కుమార్ తల్లిదండ్రులు మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆయన క్యాంప్ ఆఫీసులో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే రెయిన్బో హాస్పిటల్ వైద్యులను ఫోన్ ద్వారా సంప్రదించి ఋషి కుమార్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం బాలుడి చికిత్స కోసం తక్షణ సహాయం కింద రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా, బాలుడి ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని డాక్టర్లను కోరుతూ, "తల్లిదండ్రులు డబ్బుల గురించి ఎలాంటి ఇబ్బంది పడవద్దు" అని వైద్యులకు సూచించారు.

## వర్షాలకు మునిగిన కాలనిలో తక్షణమే సహాయం అందించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



**ప్రబాద సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26 :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి నీళ్లు రావడంతో పేదలు ఇబ్బంది పడుతున్నరని వారికి తక్షణమే సహాయం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను కోరారు. నేడు గణేష్ నగర్ లో రోడ్ పైకి వచ్చిన నీటిని పరిశీంచారు. మున్సిపల్ కమిషనర్ దృష్టి కీ సమస్యలు తీసుకెళ్లారు. పట్టణం లో ఇండ్లు మునిగిపోయిన పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులు అందించి ఆదుకోవాలని అన్నారు. వర్షాలకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు నర్సిములు, కృష్ణ, రాజయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్ లో ఘనంగా చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు



**గట్టుప్పల్ ప్రభాత సూర్య, సెప్టెంబర్ 27** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అజరామరమైన పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ గారి 130వ జయంతిను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పగిళ్ల బిక్షం అధ్యక్షత వహించగా, పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఐలమ్మ గారు అప్రతిహతంగా పోరాడారని గుర్తుచేశారు. బాంచన్ దొర వంటి సామంతుల ముందు తలవంచని ధైర్యసాహసాలు ప్రజలకు స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. "బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతా అన్న వారినే బంధువులు పట్టించి, రైతాంగ పోరాటంలో అగ్నికణంలా ఐలమ్మ గారు ప్రజలకు నూతన ఆశలు రగిలించారు" అని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుత మహిళలు కూడా ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకొని, ప్రజా సమస్యలపై ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండ శ్రీశైలం, కర్నాటి మల్లేశం, ఐతరాజు హనుమంతు, కర్నాటి సుధాకర్, ఒట్టి కోటి, మహేష్, పగిళ్ల హనుమంతు, రాములు, సాయిబాబా, నరేష్, గోలి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## జూపార్కు సమీపంలోని ఓల్డ్ సిటీ ఐటిఐలో...

నేడు 'అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్' ప్రారంభం

-ఐటీఐ,ఏటిసి ప్రిన్సిపాల్ ఎస్.రేణుక వెల్లడి.




**జూపార్కు, సెప్టెంబర్ 26( ప్రభాత సూర్య):** పాతబస్తీ జూపార్కు సమీపంలోని తాడ్ బన్ లోగల ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో నూతనంగా రూ. 40 కోట్ల వ్యవయంతో టాటా టెక్నాలజీస్ సౌజన్యంతో అభివృద్ధి చేసిన 'అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్'ను ఈనెల 27వ తేదీన ప్రభుత్వ ప్రారంభించనున్నట్లు ఐటీఐ మరియు ఏటిసి ప్రిన్సిపాల్ ఎస్.రేణుక తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ప్రవేశపెట్టిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ కోర్సుల పరంపరలో భాగంగా ఈ సెంటర్ ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,కర్మాగారాలు, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం ఉంటుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, బహదూర్ పుర శాసనసభ్యుడు మహమ్మద్ ముబీన్, శాసన మండలి సభ్యులు మీర్జా రియాజ్ హుల్ హసన్, సురభి వాణిదేవి, మిర్జా రహమత్ బేగ్, ఏ.వి.ఎన్. రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మహమ్మద్ ఖదీర్ తోపాటు ప్రిన్సిపల్ సెక్రటరీ, కార్మిక ఉపాధి మరియు శిక్షణ విభాగం కమిషనర్ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి, టిజిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్, బీడీఎల్ చైర్మన్ అండ్ ఐఎంసి అడిషనల్ జనరల్ మేనేజర్ జి.చీన, జాయింట్ డైరెక్టర్ ఎస్.వి.కే నగేష్, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ .రాజా, డిప్యూటీ డైరెక్టర్ ట్రైనింగ్ పి.నరసయ్య తదితరులు పాల్గొన్నారు ఆమె వివరించారు. ఈ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా కొత్త భవిష్యత్ కోర్సులు విద్యార్థులకు అందించే లక్ష్యంతో ఇండస్ట్రీ 4.0 అడ్వాన్స్డ్ మెషిన్ పరికరాలతో ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అందు కోసం టాటా టెక్నాలజీ లిమిటెడ్ తన సిఎస్ఆర్ పథకం , ఐటీఐ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులతో ఆధునాతన భవనం విద్యార్థులకు శనివారం నుంచి అందుబాటులో రావడం పట్ల ప్రిన్సిపాల్ ఎస్.రేణుక సంతోషం వ్యక్తం చేశారు.

# 2417 మంది అమెరికా నుంచి భారత్‌కు



**ఇంటర్నెట్‌డెస్క్:** డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అక్రమ వలసలపై కఠిన చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి నెల మొదలుకొని ఇప్పటివరకు 2,417 మంది అమెరికా నుంచి భారత్‌కు వచ్చారని శుక్రవారం విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. వారిలో కొందరు బహిష్కరణకు గురికాగా.. మరికొందరు అక్కడ ఉండలేక తిరిగి వచ్చినవారని చెప్పారు "భారత ప్రభుత్వం చట్టపరమైన వలస మార్గాలను ప్రోత్సహిస్తుంది. అక్రమ వలసలను వ్యతిరేకిస్తుంది. ఏదైనా దేశంలో భారతీయులు ఎవరైనా చట్టపరమైన హోదా లేకుండా ఉంటే.. వారి నేపథ్యాన్ని తనిఖీ చేసి నిర్ధారించుకుంటాం. తర్వాత వారిని తిరిగి తీసుకువస్తాం. అక్రమ వలసలను ప్రోత్సహించే వ్యక్తులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం" అని జైశ్వాల్ వెల్లడించారు. అక్రమ వలసదారులపై ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేసిన సంగతి తెలిసిందే. చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానాల్లో వెనక్కి పంపిన సంగతి తెలిసిందే.

అమెరికా విశ్వవిద్యాలయాలకూ హెచ్-1బీ కష్టాలు..!

ఆ వ్యవహారంపై గతంలో భారత ప్రభుత్వం స్పందించిన సంగతి తెలిసిందే. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది.

# చాలా దేశాల్లో అవసరమైనంత శ్రామిక శక్తి లేదు




**ఇంటర్నెట్‌డెస్క్:** ప్రపంచ దేశాలకు గ్లోబల్ వర్క్‌ఫోర్స్ అవసరం ఉందని.. దానినుంచి అవి తప్పించుకోలేవని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ వ్యాఖ్యానించారు. చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన 'ఎట్ ది ఆర్ట్ ఆఫ్ డెవలప్‌మెంట్: ఎయిడ్, ట్రేడ్, అండ్ డెవలప్‌మెంట్' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. "గ్లోబల్ వర్క్‌ఫోర్స్ ఎక్కడ ఉండాలన్నది రాజకీయంగా చర్చనీయాంశం. కానీ, దానికి ప్రత్యామ్నాయం లేదు. ఆయా దేశాల్లో డిమాండ్.. అక్కడి జనాభాను చూడండి. అందుకే చాలాచోట్ల డిమాండ్‌కు తగినంత శ్రామికశక్తి లేదు. ఇది వాస్తవం. దానినుంచి మీరు తప్పించుకోలేరు. అందుకే మనం మరింత సమర్థవంతమైన, సమకాలీన శ్రామిక శక్తిని సృష్టించాలి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ముందున్న అతిపెద్ద సవాలు ఇది.

**భారత సైన్యానికి మరింత 'తేజస్సు'**

ప్రపంచంలోని దేశాల మధ్య విభిన్నమైన వాణిజ్య ఒప్పందాలను మనం చూడబోతున్నాం. ఇతర పరిస్థితుల్లో తీసుకోలేని నిర్ణయాలను కూడా అమలుచేయడం చూడబోతున్నాం. భౌతిక, డిజిటల్ కారణాలతో నేడు వాణిజ్యం చాలా సులభమైపోయింది. మెరుగైన రోడ్లు, షిప్పింగ్, ఎన్నడూ లేనంత సరళమైన వాణిజ్య విధానాలు ఉన్నాయి" అని పేర్కొన్నారు. ప్రపంచం గత మూడు నాలుగేళ్లుగా పంపిణీ వ్యవస్థలు, ఉత్పత్తి సోర్సుల విషయంలో ఆందోళన చెందుతోందన్నారు.

# ట్రంప్‌తో పాక్ ప్రధాని షరీఫ్ రహస్య భేటీ.. ఏం చర్చించారు?



వాషింగ్టన్: దాయాది దేశం పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. అమెరికా పర్యటనలో ఉన్నారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో షెహబాజ్ షరీఫ్ భేటీ అయ్యారు. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో అంతర్గతంగా వీరి సమావేశం జరిగింది. ట్రంప్‌తో పాక్ ప్రధాని రహస్యంగా సమావేశమయ్యారు. మీడియాను అనుమతించలేదు. ఈ భేటీకి పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ కూడా హాజరైనట్టు తెలుస్తోంది. ఇరువురు నేతలు ఏ అంశంపై చర్చించుకున్నారనే ఆసక్తి నెలకొంది. ఇక, ట్రంప్‌తో షెహబాజ్ షరీఫ్ భేటీ కావడం ఇదే తొలిసారి. వివరాల ప్రకారం.. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పాక్ ప్రధాని షరీఫ్ అమెరికాకు వెళ్లారు. ఈ సందర్భంగా షరీఫ్‌కు ట్రంప్ స్వాగతం పలికారు. అనంతరం.. డొనాల్డ్ ట్రంప్, షహబాజ్ షరీఫ్ మధ్య సమావేశం జరిగిందని తెలుస్తోంది. ఇరువురు నేతలు రహస్యంగా భేటీ అయినట్టు తెలుస్తోంది. ఈ సమావేశంలో భాగంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందాలు, ప్రాంతీయ భద్రతపై చర్చించినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక, ఈ సమావేశంలో వారితో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ మునీర్ కూడా ఉన్నారని సమాచారం. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అయితే, ప్రపంచ దేశాలపై ట్రంప్ వరుసగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో పాక్ ప్రధాని.. అమెరికా అధ్యక్షుడిని కలవడం గమనార్హం. మరోవైపు ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ అమెరికాలో వరుస పర్యటనలు చేసిన సంగతి తెలిసిందే. మునీర్ గతంలో జూన్, ఆగస్టు నెలల్లో అమెరికాలో పర్యటించారు. జూన్ పర్యటనలో మునీర్‌కు ట్రంప్ వైట్ హౌస్‌లో విందు ఇచ్చారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక అభివృద్ధిపై చర్చలు జరిగాయని కొన్ని మీడియా కథనాలు తెలిపాయి. ఆ తరువాత అమెరికా.. పాకిస్తాన్‌లో చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి సహాయం చేస్తామని ప్రకటించింది. అలాగే, పాకిస్తాన్‌కు ఖనిజ రంగంలో 500 మిలియన్ డాలర్ల పెట్టుబడిని కూడా అమెరికా అందించింది.

# మీ ఫైటర్‌జెట్స్ వస్తే కూల్చేయడానికి సిద్ధం



**ఇంటర్నెట్‌డెస్క్:** గగనతల సరిహద్దులను ఉల్లంఘిస్తే నాటో కూటమి పూర్తి శక్తితో స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఐరోపా దేశాలు రష్యాను హెచ్చరించాయి తాజాగా నాటో సరిహద్దుల్లో ఉద్రిక్తతల కారణంగా మాస్కోలో బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల దౌత్యవేత్తలు రష్యా మిగ్-31 ఫైటర్‌జెట్ చొరబాట్లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశం పూర్తిగా రహస్యంగా జరిగింది. దీని వివరాలు తెలిసిన ఓ అధికారి బ్లూమ్‌బెర్గ్ పత్రికకు వెల్లడించారు. రష్యా కమాండర్లు ఉద్దేశపూర్వకంగా ఇలాంటి ఎత్తుగడలకు పాల్పడుతున్నారన్న అభిప్రాయానికి వచ్చారు. అయితే దీనిని రష్యా అధికారులు తిరస్కరించారు. తమ విమానాలు ఎస్తోనియా గగనతలంలోకి చొరబడలేదని.. నాటో పరీక్షించే చర్యలు కావని రష్యా అధికారులు వాదించారు. ఇక పోలెండ్ గగనతలంలోకి డ్రోన్లు చొరబడటంపై స్పందిస్తూ.. అది ఓ తప్పు కారణంగా చోటు చేసుకొందని వివరణ ఇచ్చారు. అయితే ఉక్రెయిన్ దాడికి ప్రతికారంగానే క్రిమియాలో తమ చర్యలు ఉన్నాయని వారు వెల్లడించారు. నాటో మద్దతు లేకుండా కీవ్ అటువంటి ఆపరేషన్లు చేయలేదని పేర్కొన్నారు. ఇక తాము ఐరోపా దేశాలతో పోరాడుతున్నట్లే భావిస్తున్నామన్నారు. ఈ సమావేశం జరిగిందని జర్మనీ అధికారులు ధ్రువీకరించారు. ఇక ఇటీవల క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందిస్తూ.. తమ యుద్ధవిమానాలు అంతర్జాతీయ నిబంధనలు పాటిస్తున్నాయని చెప్పారు. నాటో లోని తూర్పు ప్రాంత దేశాలు ఈ నెలలో పలుమార్లు రష్యా విమానాలు, డ్రోన్లు తమ గగనతలంలోకి వచ్చినట్లు వెల్లడించాయి. అవసరమైతే నాటో రష్యా విమానాలను కూల్చేయాలని ట్రంప్ కూడా ఇటీవల అభిప్రాయపడిన విషయం తెలిసిందే.

# అసెంబ్లీ ఎన్నికల తర్వాత జేడీయూకు భవిష్యత్తే లేదు





బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ పార్టీకి భవిష్యత్తే లేదని ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ అన్నారు. ఆ పార్టీలో బీజేపీ ఐడియాలజీతో ఉన్నవాళ్లు బీజేపీలోకి వెళ్తారని, సామాజిక న్యాయం, లౌకికవాదాన్ని విశ్వసించేవారు ఆర్జేడీలోకి వస్తారని వ్యాఖ్యానించారు. 'బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జేడీయూ పార్టీ ఉండదు. ఎందుకంటే ఆ పార్టీలో బీజేపీ ఐడియాలజీతో ఉన్నవాళ్లు బీజేపీలోకి వెళ్తారు. ఇక సామాజిక న్యాయం, లౌకికవాదాన్ని విశ్వసించే వారు మా పార్టీలోకి వస్తారు' అని వ్యాఖ్యానించారు. జేడీయూ మాజీ ఎమ్మెల్యే రేణూదేవి కుశ్వాహ ఇవాళ ఆ పార్టీకి రాజీనామా చేసి, ఆర్జేడీలో చేరారు. ఆర్జేడీ కార్యనిర్వాహక అధ్యక్షుడైన తేజస్వి యాదవ్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. జేడీయూపై, నితీశ్ కుమార్‌పై రాష్ట్ర ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. పార్టీ క్యాడర్ కూడా నితీశ్ విధానాలతో అసంతృప్తిగా ఉందని తెలిపారు. అందుకే ఆ పార్టీ నుంచి నేతలు ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారని చెప్పారు.

## ఉక్రెయిన్ వ్యూహంపై పుతిన్‌తో మోదీ చర్చలు!

న్యూఢిల్లీ

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు రష్యాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రూటే వ్యాఖ్యానించారు. న్యూయార్క్‌లో ఐక్య రాజ్య సమితి(యూఎన్) జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన రూటే సీఎన్ఎన్‌తో మాట్లాడుతూ ఉక్రెయిన్‌పై మీ వ్యూహమేమిటని భారత ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌ని అడిగారని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు విధించిన సుంకాలు ఎదుర్కొంటున్న కారణంగానే ఉక్రెయిన్‌పై మీ వ్యూహం ఏమిటని పుతిన్‌ని మోదీ అడిగారని ఆయన అన్నారు. అయితే నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రూటే చేసిన వ్యాఖ్యలను భారత్ శుక్రవారం తోసిపుచ్చింది. ఇది అవాస్తవం, నిరాధారం అని ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. అటువంటి సంభాషణేదీ జరగలేదని స్పష్టం చేసిన విదేశీ వ్యవహారాల శాఖ నాటో సెక్రటరీ జనరల్ భవిష్యత్తులో జాగ్రత్తగా మాట్లాడాలని కోరింది.

## త్వరలోనే గాజాపై ఒప్పందం - ట్రంప్

ఇంటర్నెట్ డెస్క్



గాజా యుద్ధాన్ని త్వరలోనే ముగించి, బందీలను తిరిగి వెనక్కి తీసుకువస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఒప్పందం త్వరలోనే పూర్తి కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
న్యూయార్క్‌లోని రైడర్ కప్ గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు బయలుదేరే ముందు వైట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడారు. అయితే, ఒప్పందం పూర్తి వివరాలు మాత్రం వెల్లడించలేదు. "గాజాపై ఒప్పందం కుదిరేలా కనిపిస్తోంది. బందీలను తిరిగి తీసుకువచ్చే ఒప్పందం అది. ఇది యుద్ధాన్ని ముగించే ఒప్పందం అవుతుంది" అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఐరాస సమావేశాలు జరుగుతున్న వేళ.. పశ్చిమాసియాలో శాంతిస్థాపన కోసం అమెరికా 21-పాయింట్లతో ఓ ప్రతిపాదిత ప్రణాళిక రూపొందించింది. దీన్ని సౌదీ అరేబియా, యూఏఈ, ఖతర్, ఈజిప్టు, జోర్డాన్, తుర్కియే, ఇండోనేసియా, పాకిస్థాన్ దేశాల అధికారులకు పంపించినట్లు అమెరికా వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే గాజా ఒప్పందంపై ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు ఐరాసలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రసంగిస్తూ.. హమాస్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్ తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. ఇటీవల పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాశ్చాత్య నేతలు ఒత్తిడికి గురై ఉండవచ్చేమో కానీ, ఇజ్రాయెల్ మాత్రం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు.

## ముగిసిన మిగ్-21 శకం

-మొదటిపేజీ తరువాయి

మధ్య కాలంలో భారత్ వివిధ మోడళ్లలోని 872 మిగ్ విమానాలను కొనుగోలు చేసింది. పాకిస్థాన్‌తో 1965, 1977, 1999లో జరిగిన యుద్ధాల్లో, 2019లో జరిగిన బాలాకోట్ గగనతల దాడుల్లో ఈ విమానాలు కీలకపాత్ర పోషించాయి. 'ఆరు దశాబ్దాల పాటు సేవలు, లెక్కలేనన్ని సాహస గాథలు, దేశ గౌరవాన్ని ఆకాశంలో రెపరెపలాడించిన యుద్ధ గుర్రం' అంటూ ఐఏఎఫ్ ఎక్స్‌లో మిగ్-21 సేవలను ప్రశంసించింది. అయితే ఈ విమానాల సుదీర్ఘ సేవా చరిత్ర అనేక ప్రమాదాల వల్ల దెబ్బతింది. ఈ పాత కాలం నాటి విమానాల భద్రతపై ఇటీవలి దశాబ్దాలలో ఆందోళనలు వ్యక్తమయ్యాయి.

## సొమ్ము చెల్లిస్తే చెక్ బౌన్స్ నుంచి విముక్తి!

న్యూఢిల్లీ

చెక్ బౌన్స్ కేసులో నిందితులు తమ వాంగ్మూలం నమోదుకు ముందే చెక్‌లోని మొత్తాన్ని చెల్లిస్తే ఎటువంటి జరిమానా విధించకుండా ట్రయల్‌కోర్టు న్యాయాధికారి ఆ కేసు కొట్టేయవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ నిందితుడు తన వాంగ్మూలం నమోదు తర్వాత (విచారణ కోర్టు తీర్పునకు ముందే) చెక్‌లోని మొత్తాన్ని చెల్లిస్తే.. న్యాయాధికారి, చెక్‌లో పేర్కొన్న మొత్తం మీద 5 శాతాన్ని న్యాయసేవల ప్రాధికార సంస్థకు లేదా సంబంధిత సంస్థకు చెల్లించాలని ఆదేశిస్తూ కేసును ముగించవచ్చని తెలిపింది. చెక్ బౌన్స్ కేసు సెషన్స్ కోర్టు లేదా హైకోర్టు వరకు వస్తే.. న్యాయమూర్తి చెక్‌లోని మొత్తం మీద అదనంగా 7.5% చెల్లింపునకు ఆదేశించవచ్చని, సుప్రీంకోర్టుకు ఆ కేసు వస్తే అదనంగా 10% చెల్లింపునకు ఆదేశించి కేసును కొట్టేయవచ్చని తెలిపింది. దేశంలోని ప్రధాన నగరాల జిల్లా కోర్టుల్లో చెక్ బౌన్స్ కేసులు భారీగా పేరుకుపోతున్న నేపథ్యంలో, వాటి పరిష్కారానికి సుప్రీంకోర్టు శుక్రవారం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రస్తుతం చెక్‌బౌన్స్ కేసులను నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ (ఎన్ఐ) యాక్ట్‌లోని 15ఏళ్ల నాటి నిబంధనలకు అనుగుణంగా విచారిస్తున్నారు. వీటిలో సవరణలు చేస్తూ జస్టిస్ మన్మోహన్, జస్టిస్ ఎన్వీ అంజారియాల సుప్రీంకోర్టు ధర్మాసనం తాజా మార్గదర్శకాలను వెలువరించింది. చెక్‌బౌన్స్ కేసులు భారీగా పేరుకుపోతుండటంపై ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఎన్ఐ చట్టంలోని సెక్షన్ 138 కింద నమోదైన (చెక్‌బౌన్స్) కేసుల్లో నిందితుడికి సమన్లు జారీ చేసే ప్రక్రియ కూడా కేసులు పెండింగులో ఉండటానికి ఓ ప్రధాన కారణమవుతోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనికి పరిష్కారంగా దస్తీ సమన్లను కూడా ఇక మీదట అనుమతించాలని ఆదేశాలు జారీ చేసింది.

## 'పుతిన్‌కు మోదీ ఫోన్'..

## నాటో చీఫ్ వ్యాఖ్యలను ఖండించిన భారత్

అమెరికా సుంకాల (%ఖుతీఅటట%) నేపథ్యంలో ఉక్రెయిన్‌పై రష్యా వ్యూహం గురించి పుతిన్‌ను ప్రధాని మోదీ (%రావీ వీశీఎఱ%) ఆరా తీశారంటూ నాటో చీఫ్ మార్క్ రుటె చేసిన వ్యాఖ్యలను భారత్ ఖండించింది. అవి నిరాధారమైనవని, అటువంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించింది. జరగని సంభాషణల గురించి ఊహాజనిత వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదని భారత్ స్పష్టం చేసింది. "అధ్యక్షుడు పుతిన్ ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ సంభాషణకు సంబంధించి నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె చేసిన ప్రకటనను చూశాం. అది వాస్తవ విరుద్ధం. పూర్తిగా నిరాధారమైంది. పుతిన్‌తో ప్రధాని మోదీ ఆ విధంగా ఏ సందర్భంలోనూ మాట్లాడలేదు. అటువంటి సంభాషణే జరగలేదు. ముఖ్యమైన సంస్థగా ఉన్న నాటో.. బహిరంగ ప్రకటనలు చేసేటప్పుడు బాధ్యతగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నాం" అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు.

మాది అదే వైఖరి..

ఇంధన దిగుమతులపై వైఖరిని భారత్ మరోసారి స్పష్టం చేసింది. జాతీయ ప్రయోజనాలను, ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకొని భారత్ నిర్ణయాలు తీసుకుంటోందని ఉద్ఘాటించింది. తమ పౌరులకు చౌక ధరలో చమురు అందించడమే దీని ఉద్దేశమని, వీటికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. అయితే, రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్‌పై సుంకాల భారం పడటంతో పుతిన్ భవిష్యత్ వ్యూహాల గురించి ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారని నాటో చీఫ్ వ్యాఖ్యలు చేయడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

# నేడే 'స్థానిక' షెడ్యూల్!

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించాలనే దానిపై నిర్ణయం తీసుకుని, సాయంత్రానికల్లా ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేస్తారని సమాచారం. షెడ్యూల్ విడుదలైతే వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో (హైదరాబాద్, మేడ్చల్ పట్టణ జిల్లాలు మినహా) ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎలక్షన్ కోడ్) అమల్లోకి వస్తుంది. అదే జరిగితే మూడురోజుల వ్యవధిలోనే అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తారని తెలుస్తోంది. గ్రామ పంచాయతీల వారీగా, వార్డుల వారీగా ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాలు ఎస్ఈసీ వెబ్సైట్ 'టీ%–%పోల్'లో ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. ఎన్నికల విధులపై సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు చేయాల్సిన ఏర్పాట్లతో పాటు బ్యాలెట్ బాక్సులు సమకూర్చుకోవడం వంటి ఏర్పాట్లకూ ఎస్ఈసీ గతంలోనే చర్యలు చేపట్టింది. బ్యాలెట్ బాక్స్లు భద్రపరచడం, కౌంటింగ్ కేంద్రాలు, పోలీసు భద్రత తదితరాలపై కసరత్తు పూర్తిచేసింది.

**ఏ ఎన్నికలు ముందు?**

మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు ముందు నిర్వహిస్తారా? లేక గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారా? అన్న దానిపై ప్రభుత్వ పరంగా పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నందున..వాటి ద్వారా రాజకీయంగా లబ్ధి పొందేందుకు వీలుగా తొలుత పార్టీ గుర్తులపై జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరిపేందుకే మొగ్గుచూపొచ్చని సమాచారం. ఈ ఎన్నికలు ముగిశాక వారం రోజుల వ్యవధిలోనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది.

శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డితో పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, పీఆర్ఆర్డీ డైరెక్టర్ జి.సృజన సమావేశమయ్యారు. శాఖా పరంగా స్థానిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు.

**డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌లతో ఎస్ఈసీ సమావేశం**

మరోవైపు ఎస్ఈసీ కార్యాలయంలో డీజీపీ జితేందర్‌తో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. అంతా సవ్యంగానే ఉందని, ఎన్నికల బందోబస్తు, ఇతర అవసరాలకు ప్రస్తుతం తమ వద్ద అందుబాటులో ఉన్న పోలీస్ ఫోర్స్ సరిపోతుందని, అదనపు బలగాలు అవసరం లేదని డీజీపీ చెప్పినట్టు సమాచారం.

గతంలో మూడు దశల్లో వేర్వేరుగా గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించారంటూ..ఈసారి ఎన్ని విడతల్లో నిర్వహిస్తే మంచిదని కమిషనర్ ఆరా తీసినట్టు తెలిసింది. రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డితోనూ విడిగా భేటీ అయిన కమిషనర్..పలు అంశాలపై సమాచారాన్ని అడిగి తెలుసుకున్నట్టు తెలిసింది. శివధర్‌రెడ్డి కొత్త డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో ఆయనతోనూ ఎస్ఈసీ సమావేశమైనట్టు తెలిసింది.

**తొలుత విద్య, ఉపాధి రంగాలకు సంబంధించి జీవో**

ముందుగా విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై బీసీ సంక్షేమ శాఖ ఒక నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం జీఏడీ ద్వారా ఓ జీవో విడుదల చేయగా, దీని ఆధారంగా వెంటనే పీఆర్ శాఖ ద్వారా స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయంగా 42% రిజర్వే షన్లు కల్పిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఇందుకు అనుగుణంగా ఏజిల్లాకు ఆ జిల్లాలో కలెక్టర్లు గెజిట్‌లు విడుదల చేస్తే స్థానిక ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం కానుంది.

**ఏయే స్థానాలకు ఎన్నికలు**

హైదరాబాద్, మేడ్చల్ అర్బన్ జిల్లాలు మినహా 31 జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పీపీలు)లకు.. 565 జెడ్పీటీసీ స్థానాలకు (ములుగు జిల్లా మంగపేట మండలం జెడ్పీటీసీ స్థానంపై కోర్టు కేసు కారణంగా స్టే) 565 మండల ప్రజా పరిషత్‌లకు (మంగపేట మండలంపై కోర్టు కేసు కారణంగా ఎంపీపీ, దాని పరిధిలోని ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికపై స్టే) ఎంపీటీసీ స్థానాలు 5,763 , గ్రామపంచాయతీలు%–% 12,760 ,వార్డుల సంఖ్య 1,12,534

తెలంగాణ ఏర్పాటయ్యాక మొదటిసారిగా 2019లో పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. అప్పుడు ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు 570 చొప్పున, ఎంపీటీసీలు 5,817, గ్రామపంచాయతీలు 12,848గా ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే ఇప్పుడు ఒక జెడ్పీ, 5 జెడ్పీటీసీ, 5 ఎంపీపీలు, 54 ఎంపీటీసీ స్థానాలు, 185 గ్రామపంచాయతీలు తగ్గాయి. మేడ్చల్%–%మల్కాజిగిరిలోని మెజారిటీ గ్రామపంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో గ్రామీణ జిల్లా ఉనికి లేకుండా పోయింది.

**సన్నద్ధతపై సమావేశం**

రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం ఉదయం స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధతపై ప్రభుత్వపరంగా సమాచారాన్ని సీఎస్, డీజీపీ వివరించనున్నారు. వార్డులు, గ్రామాలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు, స్ట్రాంగ్ రూంలు, ఎన్నికల సిబ్బంది వివరాలను అధికారులు తెలియజేయనున్నారు. దీని ఆధారంగా ఎన్నికల సంఘం షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకోనుంది.

**నేడు మహిళా రిజర్వేషన్ల ఖరారు**

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే వార్డులు, గ్రామాలు, మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలవారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసింది. రిజర్వ్‌డ్ స్థానాల్లో 50 శాతం స్థానాలను మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో శనివారం ఎంపిక చేస్తారు. మహిళా జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలను రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ హైదరాబాద్‌లో, మహిళా జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కలెక్టర్లు జిల్లా స్థాయిలో ఎంపిక చేస్తారు. ఎంపీడీవోలు వార్డులు, ఆర్డీవోలు గ్రామపంచాయతీలు, ఎంపీటీసీ స్థానాల్లో మహిళా రిజర్వేషన్ స్థానాలను ఎంపిక చేస్తారు. ఈ మేరకు రాజకీయ పార్టీలకు సమాచారం అందించారు. మహిళా రిజర్వేషన్ల ఖరారు అనంతరం వీటితోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లన్నింటికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ శనివారమే జారీ చేస్తారు.

**ఎన్నికల కమిషనర్‌ను కలిసిన డీజీపీ**

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీకుముదినికి మొక్కను అందిస్తున్న డీజీపీ జితేందర్

ఈనాడు, హైదరాబాద్: డీజీపీ జితేందర్ శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీకుముదినిని ఆమె కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణకు బందోబస్తు, ఇతర అంశాలపై చర్చించారు. ఎన్నికల నిర్వహణకు పోలీసుయంత్రాంగం అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా డీజీపీ తెలిపారు

# నూతన డీజీపీగా శివధర్‌రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి బి.శివధర్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ విభాగం డీజీగా ఉన్న శివధర్‌రెడ్డికి రాష్ట్ర డీజీపీగా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శివధర్‌రెడ్డి నియామక ఉత్తర్వులను అందుకున్నారు. అక్టోబరు 1న ఆయన డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. శివధర్‌రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్(పెద్దతుండ్ల) గ్రామం. ఆయన జన్మించింది మాత్రం హైదరాబాద్‌లోనే. విద్యాభ్యాసమంతా హైదరాబాద్‌లోనే జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి, కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. తర్వాత సివిల్స్ పరీక్షలు రాసి, 1994లో ఐపీఎసకు ఎంపికయ్యారు. ఏపీ క్యాడర్‌లో చేరారు. ఆయన ఏఎస్పీగా అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లిలో పనిచేశారు. ఆ తర్వాత అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది గ్రేహౌండ్స్‌లో బెల్లంపల్లి, ఆదిలాబాద్‌లో పనిచేశారు. అనంతరం నల్లగొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగా విధులు నిర్వర్తించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సౌత్‌జోన్ డీసీపీగాను పనిచేశారు. తర్వాత స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరోలో ఎస్పీగా, డీఐజీగా సేవలందించారు. ఐరాస శాంతి పరిరక్షక దళంలో భాగంగా శివధర్‌రెడ్డి కొసావోలో పనిచేశారు. విశాఖపట్నం కమిషనర్‌గాను ఆయన సుదీర్ఘకాలం కొనసాగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అదనపు డీజీ, డీజీ హోదాల్లో పనిచేశారు. తర్వాత డీజీపీ కార్యాలయంలోని పర్సనల్ వింగ్‌లో ఐజీ, అదనపు డీజీ పోస్టుల్లోనూ సేవలందించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా శివధర్‌రెడ్డి పనిచేశారు. ఆ సమయంలోనే నయీం ఎన్‌కౌంటర్ వంటి కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ ఆయన్ను ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమించారు. ఆయనకు గ్యాలంట్రీ మెడల్, పోలీస్ పతకం, రాష్ట్రపతి పోలీసు పతకం, ఐరాస పతకంతో పాటు పలు ప్రతిభా పురస్కారాలు దక్కాయి. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లను సమర్థంగా నిర్వహించారన్న పేరు తెచ్చుకున్నారు. ఆయన పాతబస్తీ డీసీపీగా ఉన్న సమయంలోనే మక్కా మసీదులో బాంబు పేలుడు జరగ్గా.. ఆ సమయంలో అల్లర్లు మరింత విస్తరించకుండా కట్టడి చేశారు. రోడ్ సేఫ్టీ విభాగం, రైల్వే పోలీసు విభాగంలోనూ ఆయన పనిచేశారు. శివధర్‌రెడ్డికి భార్య హేమలత, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృదు స్వభావి, వివాద రహితుడు, పోలీసుల పట్ల మానవీయ కోణం ఉన్న శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించడాన్ని స్వాగతిస్తున్నట్లు పోలీసు అధికారుల సంఘం సభ్యులు పేర్కొన్నారు. కాగా, నూతన డీజీపీ నియామకం పూర్తవడంతో ప్రభుత్వం ఐపీఎసల బదిలీలపై దృష్టి సారించింది. పలు పోస్టుల్లో సుదీర్ఘకాలం పనిచేస్తున్న వారితో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని బదిలీ చేయడానికి కసరత్తు ప్రారంభించింది. కీలక పోస్టుల్లో ఉన్న పలువురు ఐపీఎసల బదిలీలు జరగవచ్చని తెలుస్తోంది. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఎవరిని నియమిస్తారన్న విషయమై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కొంతమంది పోలీసు కమిషనర్లు, డీఐజీలు, ఐజీలు, ఎస్పీలు, డీసీపీలను సైతం బదిలీ చేస్తారని సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి ఆశించిన మేరకు పనితీరు లేని ఐపీఎసలపై బదిలీ వేటు తప్పదని సమాచారం.

## పర్యాటకం.. పెట్టుబడులు.. ఉపాధి

హైదరాబాద్

రాష్ట్రంలో కొత్త పర్యాటక విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. పర్యాటక రంగాన్ని కేవలం ప్రజలకు ఆహ్లాదం కల్పించడానికి మాత్రమే పరిమితం చేయకుండా పెట్టుబడులు ఆకర్షించడం, పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా ముందుకెళ్లాలని భావిస్తోంది. ప్రభుత్వ%–%ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ)తో పాటు పూర్తిస్థాయి ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించాలని నిర్ణయించింది. ఈ మేరకు శనివారం పలు ఒప్పందాలు చేసుకోనుంది. శనివారం శిల్పకళావేదికలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించే సదస్సులో పలు పథకాలు, కార్యక్రమాలను సీఎం ప్రకటించనున్నారు.

**పకడ్బందీగా హెలీ టూరిజం**

హెలీకాప్టర్ టూరిజాన్ని అందుబాటులోకి తేవడానికి సిద్ధమైంది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెలీ టూరిజం లేదు. కేవలం మేడారం జాతర సందర్భంగా ఒకటి రెండుసార్లు ఏర్పాటు చేసినా అంతగా ఆకట్టుకోలేకపోయింది. అయితే ఈసారి దీ న్ని పకడ్బందీగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేస్తోంది. పెరిగిన జీవన ప్రమాణాలు, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు పర్యాటకులు సరికొత్త అనుభూతి పొందేందుకు హెలీకాప్టర్ పర్యాటకంవైపు ప్రభు త్వం అడుగు లు వేస్తోంది. తొలుత హైదరాబాద్ నుంచి సోమశిల అక్కడ నుంచి శ్రీశైలం వర కు హెలీకాప్టర్ సేవలు ప్రారంభించనుంది. పర్యాటకుల ఆదరణ ఆధారంగా దానిని మరింతగా విస్తరించాలని నిర్ణయించింది. మరోవైపు సీ ప్లేన్ అనుమతుల కోసం కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. నీటి మీద నుంచి టేకాఫ్ తీసుకోవడంతో పాటు నీళ్లలోనే ల్యాండయ్యే సీ ప్లేన్‌లను రాష్ట్రంలో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించింది. నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం, శ్రీశైలం నుంచి భద్రాచలం వరకు సీప్లేన్ విహారం ఉండనుంది. ప్రస్తుతం దీని సాధ్యాసాధ్యాలపై (ఫీజబిలిటీ) ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది.

**'సినిమాలకు' సింగిల్ విండో అనుమతులు**

ప్రపంచ స్థాయి చిత్రాల నిర్మాణ కేంద్రంగా హైదరాబాద్‌కు పేరుందని ప్రభుత్వం పేర్కొంది. దాన్ని మరింత అభివృద్ధి పరచడం ద్వారా చిత్ర పరిశ్రమకు మరింత స్నేహపూరిత వాతావరణం కల్పించాలని, అత్యధిక చిత్రాలు హైదరాబాద్‌లోనే నిర్మించేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా శనివారం ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్‌ను ప్రారంభించనుంది. ఈ పోర్టల్ ద్వారా సినిమా నిర్మాణాలకు సంబంధించి సింగిల్ విండో అనుమతులు ఇవ్వడంతో పాటు ఏఐ ద్వారా వివిధ ప్రాంతాల్లో షూటింగ్‌లకు తక్షణ అనుమతి లభించనుంది. ఈ సులువైన విధానాలతో జాతీయ, అంతర్జాతీయ చిత్ర నిర్మాణాలకు హైదరాబాద్ నిలయంగా మారుతుందని భావిస్తున్నారు.

**హోటళ్లు.. హాస్పిటాలిటీ ప్రాజెక్టులు**

రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, హాస్పిటాలిటీ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేస్తోంది. అనంతగిరి కొండల్లో జెసోమ్ అండ్ జెన్ మేఘా సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అత్యాధునిక వెల్‌నెస్ సెంటర్, ద్రాక్ష పంట ఆధారిత వైన్ తయారీ యూనిట్, అటవీ ప్రాంతంలో తాజ్ సఫారీ ఏర్పాటు కానున్నాయి. మహేంద్ర కంపెనీ ఆధ్వర్యంలో వాటర్ ఫ్రంట్ రిసార్టులు, ఫైవ్ స్టార్ హోటళ్లు, రాష్ట్రంలోని టైర్ 2 నగరాల్లో జింజర్ హోటళ్లు, నాగార్జునసాగర్‌లో వెల్‌నెస్ రిట్రీట్‌కు ఒప్పందాలు కుదరనున్నాయి. తైవాన్‌కు చెందిన ఫో గౌంగ్ షాన్ వెడ్డింగ్ డెస్టినేషన్ సెంటర్ బుద్ధవనాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

# బీసీలకు 42% కోటా

-మొదటిపేజీ తరువాయి

**రాజ్యాంగం కల్పించిన అధికారాలతో..**

ప్రజా ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడిన రాష్ట్ర ప్రభుత్వం..భారత రాజ్యాంగం నిర్దేశించిన సమానత్వం, సామాజిక న్యాయాన్ని అందించాలనే సంకల్పంతో ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న వెనుకబడిన వర్గాల అవసరాలు తీర్చడంతో పాటు వారి సమాన అభివృద్ధిని ప్రోత్సహించడానికి ప్రత్యేక చొరవ తీసుకుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 40.. స్వయం ప్రతిపత్తి గల సంస్థలైన గ్రామ పంచాయతీలు స్వతంత్రంగా పనిచేసేందుకు అవసరమైన అధికారాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని స్పష్టం చేస్తోంది. అంతేకాకుండా ఆర్టికల్ 243 ఈ(6) ద్వారా గ్రామ పంచాయతీల చైర్‌పర్సన్ పదవుల్లో వెనుకబడిన తరగతులకు సీట్ల కేటాయింపు కల్పించే అవకాశం ఉంది. అదేవిధంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 టి(6) ద్వారా పురపాలక సంస్థల అధ్యక్ష పదవుల్లో బీసీ వర్గాలకు సీట్ల కేటాయింపు కల్పించే అధికారం ఉంది.

**రిజర్వేషన్ల కోసం డెడికేటెడ్ బీసీ కమిషన్**

భారత రాజ్యాంగం నిబంధనలకు లోబడి రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల నిర్ధారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నవంబర్‌లో విశ్రాంత ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వరరావు అధ్యక్షతన డెడికేటెడ్ బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. స్థానిక సంస్థల్లో బీసీల స్థితిగతులపై ఈ కమిషన్ సామాజిక పరిశోధనతో పాటు లోతైన అధ్యయనం చేసింది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల సర్వే సైతం నిర్వహించాలని శాసనసభ, శాసనమండలిలో నిర్ణయం తీసుకుంది. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సర్వే.. రాష్ట్రంలో వివిధ కులాల ఆర్థిక, సామాజి%వీ%ల , విద్య, ఉపాధి, రాజకీయ స్థితిగతులను వెల్లడించింది.

**సిఫారసులకు సర్కారు ఆమోదం**

డెడికేటెడ్ బీసీ కమిషన్ ఈ ఏడాది మార్చిలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుపై పలు సిఫారసులు చేస్తూ ఈ ఏడాది ఆగస్టులో నివేదిక సమర్పించింది. రాష్ట్రంలో బీసీల జనాభా 56.33% ఉందని, ఈ జనాభా వెనుకబడి ఉండడం వల్ల వారికి స్థానిక సంస్థల్లో 42 శాతం వరకు రిజర్వేషన్లు ఇవ్వవచ్చని సిఫారసు చేసింది. ఈ సిఫారసును అత్యంత జాగ్రత్తగా పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం..బీసీల రాజకీయ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని నిర్ణయించింది. సిఫారసులకు ఆమోదం తెలిపింది. గతంలో ఈ రిజర్వేషన్లు పలు విధాలుగా ఉన్న సంగతి తెలిసిందే. మరోవైపు రాష్ట్ర శాసనసభ, శాసనమండలిలో తెలంగాణ వెనుకబడిన వర్గాల బిల్లు%–%2025 (గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు) ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లును స్వాగతించాయి. ఈ నేపథ్యంలో మొత్తంగా.. రాజ్యాంగం కల్పించిన అధికారాలను వినియోగించుకుని, చట్టసభల అనుమతితో న్యాయ నిర్ణయాలకు లోబడి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం సీట్లు, పదవుల రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయిస్తూ జీవో నంబర్ 9 జారీ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## 5లోగా ఫిరాయింపులపై విచారణ!

-మొదటిపేజీ తరువాయి

ఇరుపక్షాలకు శాసనసభ కార్యదర్శి వి.నరసింహాచార్యులు లేఖలు పంపించారు. "శాసన సభాపతి ముందస్తుగా నిర్ణయించిన విదేశీ పర్యటనల దృష్ట్యా వచ్చే నెల 5లోగా విచారణ ముగించేలా సహకరించండి. మీ తరఫున వాదనలు వినిపించేందుకు అడ్వొకేట్‌ను నియమించుకొని వారి వివరాలను 26లోగా తెలియపర్చండి. విచారణ తేదీలను ఖరారు చేస్తాం" అని శాసనసభ కార్యదర్శి తన లేఖలో ఎమ్మెల్యేలను కోరారు. దీంతో ఇరుపక్షాలు శుక్రవారం తమ న్యాయవాదుల వివరాలు సమర్పించాయి.

**29న తొలివిడత విచారణ ప్రారంభించే అవకాశం**

పార్టీ ఫిరాయింపులపై తమపై వచ్చిన ఫిర్యాదులకు ఆయా ఎమ్మెల్యేలు ఇప్పటికే అసెంబ్లీ కార్యదర్శికి తమ వివరణలను అఫిడవిట్ రూపంలో అందజేశారు. వారిపై ఫిర్యాదు చేసిన భారాస ఎమ్మెల్యేలు తాము కూడా ఆ ఎమ్మెల్యేలిచ్చిన వివరణలపై అభ్యంతరాలను న్యాయ సమీక్షకు అనుగుణంగా స్పీకర్ కార్యాలయంలో అందించారు. 3 నెలల్లోగా పార్టీ ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనల గడువు వచ్చే నెల 30తో ముగియనుంది. అయితే వచ్చే నెలలో 6 నుంచి 23 వరకూ స్పీకర్ విదేశీ పర్యటనలో ఉంటుండడంతో.. ఆలోగా విచారణ పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు పార్టీ ఫిరాయింపు నోటీసులు ఇవ్వగా.. ఇందులో దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది తమ వివరణలను అందజేశారు. ఇరుపక్షాల వివరణలు, అభ్యంతరాలు న్యాయసమీక్షకు అనుగుణంగా స్పీకర్ కార్యాలయానికి చేరడంతో విచారణకు శాసనసభాపతి కార్యాలయం ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 29 నుంచే స్పీకర్ సమక్షంలో విచారణ ప్రారంభించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. సోమ, మంగళ, బుధవారాల్లో తొలివిడత.. తిరిగి వచ్చే 3, 4, 5 తేదీల్లో మలిదశ విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. ఇరుపక్షాల వాదనల అనంతరం.. తన నిర్ణయాన్ని సభాపతి అక్టోబరు 30లోగా సుప్రీంకోర్టుకు నివేదించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

-మొదటిపేజీ తరువాయి

పార్టీ అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతా గోపీనాథ్ పేరును ప్రకటించారు. ఎర్రవల్లి నివాసంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, పద్మారావుగౌడ్, సబితా ఇంద్రారెడ్డి తదితరులతో ఈ ఉప ఎన్నికపై శు క్రవారం కేసీఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వైద్య పరీక్షల నిమిత్తం ఈ సమీక్షకు హాజరు కాకపోవడంతో ఆయనతో కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీలో సీనియర్ నేతగా, సిటింగ్ ఎమ్మెల్యేగా ఉంటూ దివంగతులైన గోపీనాథ్.. జూబ్లీహిల్స్ ప్రజల అభిమాన నాయకుడిగా వారి మనసులో స్థానం సంపాదించుకున్నారన్నారు. ఆయన మరణం వల్ల జరగనున్న ఉప ఎన్నికలో మాగంటి కుటుంబానికే అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు కేసీఆర్ తెలిపారు. ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అనంతరం గులాబీ అధినేత మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈ ఉపఎన్నికలో భారాసకే గెలుపు అవకాశాలున్నాయి. పలు సర్వేలు, నివేదికలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ విజయం మనకు కీలకం. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయాలి. ఓటర్లలో అవగాహన కల్పించాలి. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషిచేయాలి. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయాలి" అని కేసీఆర్ సూచించారు.

**జూబ్లీహిల్స్ భారాసకు కంచుకోట**

–మాగంటి సునీత

న్యూస్‌టుడే, యూసుఫ్‌గూడ: జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని మాగంటి గోపీనాథ్ భారాసకు కంచుకోటగా మార్చారని పార్టీ అభ్యర్థి మాగంటి సునీత అన్నారు. పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల మనిషిగా పేరు పొందిన గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఆయనను ఆదరించినట్టే తనకూ మద్దతుగా ఉండి గెలిపించాలని కోరారు. తనపై నమ్మకం ఉంచి పోటీ చేయడానికి అవకాశం కల్పించిన భారాస అధినేత కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

